దమ్ముంటే రాజీనామా చేసి గెలవండి

కాంగ్రెస్ గూటికి చేరిన ఎమ్మెల్యేలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు సవాల్



ఓల్డుబోయినపల్లి షేర్‌గల్లీలో మదర్సాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్‌తో గెలిచి సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్ గూటికి చేరిన ఎమ్మెల్యేలకు దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికల బరిలో నిలిచి గెలవాలని శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి సవాల్ విసిరారు. హైకోర్టు తీర్పుతో తమ ఎమ్మెల్యే పదవి ఎక్కడ ఊడుతుందోననే భయంతో బీఆర్ఎస్‌ను వీడలేదని దొంగమాటలు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. నిజంగా బీఆర్ఎస్‌లోనే ఉంటే పార్టీ కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం సూచించినా స్పీకర్ ఆ ఎమ్మెల్యేలపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అన్నారు. గతంలో టీడీపీ టికెట్‌పై గెలిచిన తాను నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరుతున్నానని, నాలుగేండ్లలో అభివృద్ధి చేయకుంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని నియోజకవర్గంలో చెప్పి, అభివృద్ధి చేశానని, ఆ అభివృద్ధితోనే కార్పొరేషన్ ఎన్నికల్లో 9 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లను పజలు గెలిపించారని గుర్తు చేశారు.

షేర్‌గల్లీలో మదర్సా ప్రారంభం

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఓల్డుబోయినపల్లిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. డివిజన్ పరిధి షేర్‌గల్లీలో ఏర్పాటు చేసిన నేమ్‌బోర్డు, మదర్సాను కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధి పనుల పరిశీలన



సమతానగర్‌లో పార్కు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రతీ కాలనీలో పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని సమతనగర్ కాలనీలో రూ.68లక్షలతో జరుగుతున్న చిన్న పార్కు సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి వంటి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ విభాగం

హైదర్‌నగర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని అభ్యాస్ హైస్కూల్‌లో శుక్రవారం దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై ఎంటమాలజీ విభాగం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు మాట్లాడుతూ, దోమకాటు ద్వారా డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, ఫలేరియా, మెదడు వాపు తదితర వ్యాధులు వస్తాయని తెలిపారు. వీటి నుంచి రక్షించుకోవడానికి ఇంటి పరిసరాల్లో, బయట ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్ వాడీ చిన్నారులకు స్కూల్ బ్యాగులు

ఫతేనగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): అంగన్ వాడీ కేంద్రాలు, పేద విద్యార్థులను ఆదుకునేందుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బూర్గుపల్లి రామ్మోహన్ పిలుపునిచ్చారు. సేల్స్ ఫోర్స్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఉపాధ్యక్షులు ఈశ్వరి చిదంబరం, సందీప్ కంచర్ల సౌజన్యంతో గురువారం దీనదయాల్‌నగర్‌లో 40 మంది చిన్నారులకు స్కూల్ బ్యాగులు, స్టేషనరీ పంపిణీ చేశారు.

హస్తకళల ఎగ్జిబిషన్ ప్రారంభం



హైటెక్ సిటీ, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): చేనేత, హస్తకళాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ పర్యాటశాఖ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ సహకారంతో మాదాపూర్ శిల్పారామంలో చేనేత, హస్తకళల ఎగ్జిబిషన్‌ను పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఇలంబర్తి ప్రారంభించారు. చాప్ పేరుతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు తమ ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ ఎండీ వల్లూరు క్రాంతి, నిఫ్ట్ డీజీ తను కశ్యప్, డైరెక్టర్ దేవకళ, ప్రత్యేక అధికారి కిషన్ రావు, డైరెక్టర్ టెక్స్‌టైల్స్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫ్యాషన్ షో

మాదాపూర్ శిల్పారామంలో నిఫ్ట్ విద్యార్థులు ప్రదర్శించిన ఫ్యాషన్ షో అలరించింది. తాము తయారు చేసిన డిజైన్ల వస్త్రాలను ధరించి ప్రదర్శించారు.

నీటి సమస్యను పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ శుక్రవారం జలమండలి జనరల్ మేనేజర్ హరిశంకర్‌తో భేటీ అయ్యారు. తమ డివిజన్‌లోని పలు కాలనీల్లో నెలకొన్న నీటి సమస్యను వివరించారు. సఫ్దర్ నగర్ ఈ-బ్లాక్, కే.ఎస్.నగర్, అల్లాపూర్ జే.కే.పాయింట్ హోటల్, హరి నగ ర్, 60 ఫీట్ల రోడ్డు, తులసి నగర్ వంటి ప్రాంతాల్లో భూగర్భ పైప్‌లేన్ శిథిలావస్థకు చేరుకుందని పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన హరిశంకర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాం: ఎమ్మెల్యే గాంధీ



కూకట్‌పల్లి డివిజన్‌లో సీసీరోడ్డు పనుల శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

హైదర్‌నగర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని రామారావు నగర్, ఆస్బెస్టాస్ కాలనీ, దీనబంధుకాలనీలో రూ.11 కోట్లతో చేపట్టబోయే సీసీరోడ్డు పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రూ.1650 కోట్లు మంజూరు చేశారని, ఆయన సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గమైన శేరిలింగంపల్లిని అభివృద్ధిలో కూడా నంబర్ వన్‌గా నిలుపుతామని, అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు.

నేడు కూకట్‌పల్లి కోర్టులో లోక్ అదాలత్

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కోర్టులో శనివారం నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటలకు త్రీ ఏడీజె న్యాయమూర్తి వెంకటేశ్వర రావు ప్రారంభిస్తారని అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్పీడీసీఎల్ వసంత నగర్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ వాణి తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 వరకు వసంత నగర్, హైదర్ నగర్ రోడ్, శ్రీ సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, గోపాల్ నగర్, గోకుల్ ప్లాట్స్, ఎన్నారెస్సై, సీబీసీడి కాలనీ, దుర్గామాత సొసైటీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపండి

- అధికారులను ఆదేశించిన కార్పొరేటర్

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): 'మీ నిర్లక్ష్యం వల్ల కేపీహెచ్‌బీ 6వ ఫేజ్ సాయి నగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని' జేఎన్టీయు అధికారులపై కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సీరియస్ అయ్యా రు. ఈ మేరకు జేఎన్టీయూ నుంచి వస్తున్న డ్రైనేజీ సమస్యను ఆ రెండు కాలనీ వాసులతో పాటు జేఎన్టీయూ అధికారులతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 'మీరేం చేస్తారో తెలీదు, సమస్య మీనుంచి వస్తుంది కాబట్టి దానికి పరిష్కారం కూడా మీరే' చూపండని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ ఈఈ చంద్రశేఖర్, ఏ ఈ వెంకటేశ్వర్లు, రంజిత్ పాల్గొన్నారు.

అప్పు తిరిగి ఇవ్వలేదని మహిళ ఆత్మహత్యాయత్నం

- కాపాడిన మొబైల్ పెట్రోలింగ్ పోలీసులు



రాధికను కాపాడుతున్న కానిస్టేబుల్

హైదర్‌నగర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని ఓ మహిళ ఆత్మహత్యకు ప్రయత్నించగా కేపీహెచ్‌బీ మొబైల్ పెట్రోలింగ్ పోలీసులు కాపాడారు. జగద్గిరిగుట్టకు చెందిన రాధిక కొన్ని రోజుల క్రితం దిలీప్ అనే వ్యక్తికి లక్ష అప్పుగా ఇచ్చింది. ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురైన రాధిక కేపీహెచ్‌బీ కాలనీలో ముళ్లకత్వ చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించింది. సమీపంలో కోర్టు వద్ద విధుల్లో ఉన్న పెట్రోలింగ్ మొబైల్ హెడ్ కానిస్టేబుల్ సిద్ధిరాములు, డ్రైవర్ రహీం ఆమెను బయటకు తీసి రక్షించారు. అయితే రాధిక గురువారం సైతం ఇదేవిధంగా ఆత్మహత్యకు యత్నిస్తే పోలీసులు రక్షించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. ఆమెను ఎస్కార్ట్ సహాయంతో జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌కు పంపించి డబ్బులు ఇవ్వాల్సిన దిలీప్‌ను విచారించి డబ్బుఇచ్చేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

రేపు కాంగ్రెస్ పాదయాత్ర

బాలానగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను తెలుసుకుం టూ వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించేందుకు ఆదివారం నుంచి బాలానగర్‌లో బస్తీ బాట చేపడుతున్నట్లు కాంగ్రెస్ కూకట్‌పల్లి ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు డివిజన్ పరిధిలోని దిల్‌కుష్‌నగర్‌నుంచి ఈ కార్యక్రమం మొదలవుతుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొంటారని ఆయన వెల్లడించారు.

మహిళా సంఘాలకు బతుకమ్మ చీరలు

బాలానగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మహిళా గ్రూపు సంఘాలకు బతుకమ్మ చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం కానుకగా ఇవ్వనున్నదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మూసాపేట, కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో సుమారు 3వేలకు పైగా మహిళా గ్రూపులు ఉన్నాయని ఒక్కో గ్రూపులో 10 మంది సభ్యులు ఉంటారని ఆయన తెలిపారు. ఒక్కో సభ్యురాలికి రూ.800 విలువ చేసే రెండు చీరలను బతుకమ్మ కానుకగా ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సుమారు లక్ష చీరలను నియోజకవర్గంలో పంచనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

వృద్ధురాలు అదృశ్యం



అనసూయ (ఫైల్)

హైదర్‌నగర్, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీలో నివాసం ఉండే 80 ఏళ్ల వృద్ధురాలు అదృశ్యమైంది. కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలోని పోలీసుల వివరాల ప్రకారం. కేపీహెచ్‌బీ ఎల్ఐజీ 156/1, ఫేజ్-4లో నివాసం ఉండే గోపగోని అనసూయ ఈనెల 11న సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



చికిత్స పొందుతున్న వ్యక్తి (ఫైల్)

బాలానగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి గురువారం అర్ధరాత్రి మృతిచెందాడు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి శోభనా కాలనీ కూరగాయల మార్కెట్ వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని 60 ఏళ్ల వ్యక్తిని ఈనెల 4న పోలీసులు ఉస్మానియాకి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి వివరాల కోసం బాలానగర్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

పార్కు అభివృద్ధి పనుల పరిశీలన



సమతానగర్‌లో పార్కు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రతీ కాలనీలో పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని సమతనగర్ కాలనీలో రూ.68లక్షలతో జరుగుతున్న చిన్న పార్కు సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి వంటి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ విభాగం

హైదర్‌నగర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని అభ్యాస్ హైస్కూల్‌లో శుక్రవారం దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై ఎంటమాలజీ విభాగం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు మాట్లాడుతూ, దోమకాటు ద్వారా డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, పలేరియా, మెదడు వాపు తదితర వ్యాధులు వస్తాయని తెలిపారు. వీటి నుంచి రక్షించుకోవడానికి ఇంటి పరిసరాల్లో, బయట ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.



గజమాలతో కొండ విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న అభిమానులు

ఘనంగా కొండ విజయ్‌కుమార్ బర్త్ డే వేడుకలు

చందానగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్ జన్మదిన వేడుకను చందానగర్‌లో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆయనను జాతీయ రహదారి నుంచి హుడా కాలనీ వరకు ఊరేగిస్తూ గజమాలతో సత్కరించారు.పేద విద్యార్థినికి చదువు కోసం రూ.లక్ష ఆర్థిక సాయం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, కాంగ్రెస్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ముందుకు.. వెనక్కు!



ఎస్‌బీఐ కాలనీకి వచ్చే రూటులో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గజిబిజి

ఎస్‌బీఐ కాలనీ సిగ్నల్ వద్ద ట్రాఫిక్‌తో పరేషాన్

చక్రబంధంలో ఎటూ వెళ్లలేక వాహనదారుల అవస్థలు

హైటెక్ సిటీ, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కార్యాలయం నుంచి ఎస్‌బీఐ కాలనీ ట్రాఫిక్ సిగ్నల్ నాలుగు రోడ్ల కూడలి వద్ద ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు నరకయాతన పడుతున్నారు. ఖైతలాపూర్ బ్రిడ్జి నుంచి మాదాపూర్ వెళ్లే వాహనాలు, మాదాపూర్ అయ్యప్ప సొసైటీ నుంచి కూకట్‌పల్లి వైపు వెళ్లే వాహనాలు ఇక్కడ యూటర్న్ తీసుకుంటున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తప్పడం లేదు. అంతే కాకుండా ఇక్కడినుంచి మాదాపూర్ వెళ్లే రూటులో బాటిల్ నెక్ ఉంది. దానికి తోడు రోడ్డంతా గుంతలమయంతో వాహనదారులు ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంటున్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గజిబిజి

ఒక్కోసారి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు సిబ్బంది లేక పోవడంతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు దూరిపోతున్నారు. ఉదయం వేళ ఐటీ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకుని సమయానికి ఆఫీసులకు వెళ్లలేక పోతున్నారు. ఇక వర్షం వస్తే సమస్య మరింత తీవ్రం అవుతుంది.

వన్ వే చేస్తే..

ఎస్‌బీఐ కాలనీ.. ట్రాఫిక్ సిగ్నల్ వద్ద వన్ వే చేస్తే కొంతవరకు ట్రాఫిక్ పరిష్కరించవచ్చని ఆ మార్గంలో వెళ్లే వాహన దారులు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు. అయితే మాదాపూర్ నుంచి వచ్చే వాహనాలు కాస్త ముందుకెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వస్తుంది. ఆఫీసుల్లో విధులు ముగించుకుని తొందరగా ఇళ్లకు వెళ్లాల్సినవారు పోలీసులకు సహకరించాలి.

వన్ వే చేస్తే ఇబ్బందులు

ఉదయం పీక్ అవర్‌లో ట్రాఫిక్ సమస్య ఎక్కువే. అయితే అక్కడ వన్ వే చేస్తే ఇబ్బందులు వస్తాయి. బాటిల్ నెక్ వద్ద రోడ్డు విస్తరణ చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది. మాదాపూర్‌కు వెళ్లే రహదారిలో కూడా డ్రైనేజీ సమస్య ఉంది. దానికి మరమ్మతులు చేస్తేనే ట్రాఫిక్ సమస్య తీరుతుంది.

- సత్యనారాయణ, మాదాపూర్ ట్రాఫిక్ సీఐ

అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాం

- ఆదర్శవంతమైన నియోజకవర్గంగా శేరిలింగంపల్లిని తీర్చిదిద్దుతున్నాం
- రూ.1.10కోట్లతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే అరెకపూడి



కూకట్‌పల్లి డివిజన్‌లో సీసీరోడ్డు పనుల శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

హైదర్‌నగర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని రామారావు నగర్, ఆస్బెస్టాస్ కాలనీ, దీనబంధుకాలనీలో రూ.1.1 కోట్లతో చేపట్టబోయే సీసీరోడ్డు పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రూ.1650 కోట్లు మంజూరు చేశారని, ఆయన సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గమైన శేరిలింగంపల్లిని అభివృద్ధిలో కూడా నంబర్ వన్‌గా నిలుపుతామని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

ఘనంగా టీఎల్ఎం మేళా ప్రారంభం

గచ్చిబౌలి, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎల్ఎం మేళా ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళా విశిష్టత గురించి వివరించారు. టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ కార్యక్రమాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం హెచ్‌ఎం సుభాష్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ, ఈ మేళా విద్యార్థులకు బోధన అభ్యాసం మెరుగు పరచడం కోసం దోహదపడుతుందన్నారు. ఉపాధ్యాయులు సృజనాత్మకతంగా రూపొందించిన బోధన వస్తువులను పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

నిధులు కేటాయించండి



కర్ణన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సింధు

ఖేల్‌కాలనీ, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్‌లో ప్రధాన రహదారుల విస్తరణ, నూతన రహదారుల ఏర్పాటు కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌ను కోరారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కలిసి రూ.2 కోట్ల పనుల కోసం కొత్త ప్రతిపాదనలతో వినతిపత్రాన్ని అందచేశారు.

బైక్‌ల దొంగల అరెస్ట్

16 బైక్‌లు స్వాధీనం

చందానగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): వరుస బైక్ దొంగతాలనకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి బైక్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించిన సంఘట న చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జరిగింది. డీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, బీరంగూడ మండలంకు చెందిన తూర్పాటి సాయికుమార్(21), మన్నే సాయికుమార్(19)లు వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ నెల 10న పాపిరెడ్డినగర్ కాలనీలో అనుమానస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు విచారించగా నేరం ఒప్పుకున్నారు. నిందులపై మియాపూర్, కూకట్‌పల్లి గచ్చిబౌలి, చందానగర్, సంగారెడ్డి పీఎస్‌ల పరిధిలో బైక్ దొంగతనాల కేసులు ఉన్నాయని తెలిపారు. వారి వద్ద నుంచి 16 బైక్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

బెల్టుషాపులను అరికట్టాలి : రామకృష్ణ

గచ్చిబౌలి, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బెల్టుషాపులను అరికట్టాలని సీపీఐ మండల కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఎక్సైజ్ అధికారులకు ఆయన వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో ప్రతి బస్తీలో రెండు నుంచి నాలుగు బెల్టు షాపులు ఉన్నాయని, 24 గంటలు మందు ఏరులై పారుతుందన్నారు. పేదల బతుకులు నాశనం చేస్తున్న బెల్టుషాపులను వెంటనే మూయించాలని వినతి పత్రంలో కోరారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో డ్రగ్స్, గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని, దీంతో యువత పెడదారి పడుతున్నారని కోరారు. కార్యక్రమంలో నాయకులు చందుయాదవ్, రాములు, సురేష్, సురేఖ, వెంకట్, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న విద్యార్థులు

విద్యార్థుల అరెస్టు అక్రమం: ఎస్ఎఫ్ఐ

జీడిమెట్ల,సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయాలని పోరాడుతున్న విద్యార్థులను అరెస్ట్ చేయడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ నాయకుడు భరత్ అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శిబిరాన్ని పోలీసులు తొలగించడం భావ్యం కాదన్నారు. ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికే అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. అరెస్టయిన వారిలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అవినాష్, భగత్, వశిష్ట, మల్లికార్జున్, మందీప్, రాకేష్, కౌశిక్, కల్యాణ్ ఉన్నారు.

మాణిక్యనగర్‌లో చెత్త తొలగింపు



నిన్న.. చెత్తతో అపరిశుభ్రంగా



నేడు.. పరిశుభ్రంగా

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 12 (ఆంధ్ర జ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ మాణిక్యనగర్ నాలా సమీపంలో చెత్త కుప్పలు పేరుకుపోతుండటంతో వర్షం నీటికి కుళ్లి పోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులతో పాటు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆంధ్రజ్యోతి ఈనెల 12వ తేదీన 'ఈ చెత్తను తొలగించేదెప్పుడో..?' అనే శీర్షికన కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన అధికారులు వెంటనే రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగింపజేశారు. చెత్త సమస్య పరిష్కారానికి సహకరించిన 'ఆంధ్ర జ్యోతి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుంగిన జాలీ స్థానంలో కొత్తది ఏర్పాటు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : చింతల్ నుంచి వాజ్‌పేయినగర్‌కు వెళ్లే రోడ్డులో గణేశ్ మెడికల్ షాప్ ముందు వరద నీటి కాలువపై జాలీ కుంగిపోయింది. వాహనదారులు, పాదచారులు అందులో పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఇచ్చిన సమాచారంతో అధికారులు వచ్చి అక్కడ ప్లాస్టిక్ కడ్డీలను హెచ్చరిక బోర్డులుగా ఏర్పాటు చేసి చేతులు దులుపేసుకున్నారు. వారం రోజులైనా జాలీకి మరమ్మతులు చేయకపోవడంతో ఆంధ్రజ్యోతి ఈనెల 12న 'కుంగిన వరదనీటి కాలువ జాలీ... పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికన కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన అధికారులు కుంగిన జాలీని తీసివేసి దాని స్థానంలో కొత్తది ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కారానికి సహకరించిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో సౌకర్యాలు మెరుగుపర్చండి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో ఉన్న మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో సౌకర్యాలను మెరుగుపర్చాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బి.ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో కమిషనర్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో మూత్రశాలల అపరిశుభ్రంగా ఉన్నాయని, నీటి వసతి అధ్వానంగా ఉందని, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు సరిగా పని చేయడం లేదని, మెయిన్ గేట్‌ను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ ఇబ్రహీమ్, రామ్‌గౌడ్, నవీన్‌ముదిరాజ్, శ్రీనివాస్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం



సన్మానగ్రహీతలతో ఎమ్మెల్యే, తదితరులు

జీడిమెట్ల, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): బడ్జెట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సత్కరించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో సూరారంలోని వీవీపీ ఫంక్షన్‌హాల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యేతో పాటు దుండిగ ల్ ఎంఈఓ కిషన్ ముఖ్యఅతిథులుగా హాజరై 60 పాఠశాలలకు చెందిన 120 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు అత్యధికంగా నివసించే కుత్బుల్లాపూర్‌లో బడ్జెట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు. వెంకటేశ్, వి నోద్ జాదవ్, దయాకర్, శ్రీశైలం, నర్సింహగౌడ్, భూపాల్‌రెడ్డి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ వృత్తి భావి తరాలను సన్మార్గంలో నడిపించే పవిత్రమైన వృత్తి అని సూరారం నార్త్ సిటీ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. సూరారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ఆయన శుక్రవారం సన్మానించారు. -(గాజులరామారం-ఆంధ్రజ్యోతి)



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శుక్రవారం బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్‌లో మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జెమినీకుమారి, కృష్ణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

- (దుండిగల్- ఆంధ్రజ్యోతి)

15న బాచుపల్లిలో కబడ్డీ సెలక్షన్స్

దుండిగల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : 35వ సబ్ జూనియర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి బాల, బాలికల కబడ్డీ సెలక్షన్స్ ఈనెల 15న జరుగుతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశం ముదిరాజ్, కార్యదర్శి చంద్రహాస్ ఓ ప్రకటనలో తెలిపారు. బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో నిర్వహించే కబడ్డీ పోటీల్లో ఎంపికైన వారు ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ గ్రామంలో 25వ అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు. మరిన్ని వివరాల కోసం 9908205333, 7396749998 నెంబర్లలో సంప్రదిం చాలని కోరారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

నిజాంపేట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 186లోని ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను తహసీల్దార్ పూల్‌సింగ్ ఆదేశాల మేరకు ఆర్ఐ శుక్రవా రం కూల్చివేయించారు. ఈ నిర్మాణాల పై రెండు రోజుల క్రితం బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

'ఫాక్స్‌సాగర్'లో మురుగు కలవకుండా చర్యలు

● ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్లలోని ఫాక్స్ సాగర్ చెరువులో మురుగునీరు కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. 2.40 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న నాలా డైవర్షన్ పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి శుక్రవారం ఆయని పరిశీలించారు. ఎగువ ప్రాంతాల్లోని కాలనీలు, బస్తీల నుంచి వస్తున్న మురుగునీరు ఫాక్స్‌సాగర్ కలిసి దుర్వాసన వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని చేపట్టిన నాలా డైవర్షన్ పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయన్నారు. ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడంతో పాటు మత్స్యకారులకు న్యాయం చేసే ఈదిశగా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రామారావు, మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, గుబ్బల లక్ష్మీనారాయణ, ఫిరోజ్, దుర్గారావు, ఇస్మాయిల్, బలరాంరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతులు..

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లోని పలు ప్రాంతాలకు చెందిన పలువురు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను శుక్రవారం పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ఆయా సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఫోన్ చేసి ఆదేశించారు.



ఎంపీ ఈటలకు వినతిపత్రం అందజేస్తున్న మైసమ్మనగర్ వాసులు

నీటి సమస్యను పరిష్కరిస్తా: ఎంపీ ఈటల

జీడిమెట్ల,సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నీటిసమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మనగర్ బీ బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బీజేపీ నాయకుడు శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీని కలిశారు. .తమ బస్తీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఎంపీ నిధులతో రెండు బోర్లు వేయించాలని కోరారు. దీనికి స్పందించిన ఎంపీ వెంటనే బోర్లు వేయిస్తానని హామీ ఎఇచ్చారు .ఈ కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, విఠల్ పాల్గొన్నారు.



ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం

షాపూర్‌నగర్ , సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఆ పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. షాపూర్‌నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ, సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని, దేశంలో మతోన్మాదానికి ,సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే ఆయనకు మనం సమర్పించే నివాళులని అన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్, దుర్గానాయక్, వీరేష్, సురేష్, కార్తీక్, విక్రమ్ పాల్గొన్నారు.

'యాత్ర దానం' చేయండి.. ఆనందం పంచండి

● జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు

జీడిమెట్ల, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : యాత్ర దానం కార్యక్రమానికి టీజీఎస్ ఆర్టీసీ శ్రీకారం చుట్టిందని జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. సమాజంలోని అనాథలు, నిరాశ్రేయులైన వృద్ధులు, వికలాంగులు, దివ్యాంగులు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలోని పేద విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలు, పర్యాటక ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలు సందర్శించాలనే కోరిక ఉంటుందని, అయితే, వారి ఆర్థిక, సామాజిక పరిస్థితుల కారణంగా సాధ్యపడకపోతే అలాంటి వారి కోసం ఆర్టీసీ యాత్ర దానం అనే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించిందన్నారు. ఎన్ఆర్ఐలు, కార్పొరేట్ సంస్థలు, ఆయా సంఘాలు , స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి యాత్ర దాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని డిపో మేనేజర్ ఆంజనేయులు కోరారు. దాతలు ఇచ్చే విరాళాల ఆధారంగా కిలో మీటరు ప్రాతి పదికన ఏసీ, సూపర్ లగ్జరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సులను వారి పేరుపై యాత్ర దానానికి పంపిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 040-6944000, ఏఎం 9959226150 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.